

3వ పేజీలో...

## మళ్లీ జీఎస్టీ బాదుడు..

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 : రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు.

కువైట్, డిసెంబర్21: పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు.



2వ పేజీలో...

# కువైట్ ఓ మినీ ఇండియా

ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోదీ



- అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం
- గతంలోల ఆగా రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం
- బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 : రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

2వ పేజీలో...

## పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం



### సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్21: వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. 'వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుంది. ఈ కేసులో దంపతులు ఇవేమీ లేకుండా చాలా కాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య విరోధాలు కనిపిస్తున్న నేపథ్యంలో బంధాన్ని పునరుద్ధరించే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది' అని పేర్కొంది.



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం..

2వ పేజీలో...

## 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా

హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 : శాసనసభలో రైతుభరోసాపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. 24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది.

3వ పేజీలో...

## గిరిజన ప్రాంతాలు షూటింగ్‌కు అనుకూలం

పవన్ కళ్యాణ్



## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

4వ పేజీలో...



-మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ



**అమరావతి, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షనేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా, దీర్ఘాయుషుతో ఉండాలని కోరుకుంటున్నట్లు ట్విటర్‌లో పోస్టు చేశారు. అదేవిధంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీర్ఘాయుషు ఇవ్వాలని, ప్రజాసేవలో సుదీర్ఘకాలం ఉండాలని ఆకాంక్షించారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు‘ అని మోదీ అన్నారు. కొవిడ్ – 19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.





# 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా : మాజీ మంత్రి కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి...**



సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం.. ఈ రోజు ఒక్క లాగ్ బుక్కులో అయినా.. 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభా పక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని మంత్రి కోమటిరెడ్డి సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనే చెప్పారు. ఈ విషయాన్ని ఆయనను అడగాలని కాంగ్రెస్ సభ్యులకు సూచిస్తున్నాను. సభ వాయిదా వేసి నల్లగొండ జిల్లాకు వెళ్లి విద్యుత్ పరిస్థితులు పరిశీలిద్దాం. మంత్రి కోమటిరెడ్డి కోరినట్లు ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథపై చర్చ పెట్టండి.. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై కూడా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. మరో పది రోజులు సమావేశాలు పొడిగించాలని కోరుతున్నాను. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...**



గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు.‘రైతు సమాజాన్ని ఆదుకునేందుకు మా ప్రభుత్వం ముందు ఉంటుంది. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?‘ అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?‘ అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.‘జమీందార్లు, భూస్వాములకు రైతు బంధు ఇవ్వాలా..? మీరు ఇచ్చారు కాబట్టి.. మమ్మల్నీ రాళ్లు, గుట్టలకు రైతు బంధు ఇవ్వాలంటున్నారు. భారాసను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటే మేం కూడా ప్రతిపక్షంలోనే ఉండేవాళ్లం. 2023లో అధికారం.. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదు. నిజమైన లబ్దిదారులెవరికీ అన్యాయం జరగకూడదు‘ అని సీఎం అన్నారు.‘రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉంది. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. భారాస పాలనలో 3 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు తగ్గించామని చెబుతున్నారు. అబద్దాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు అసెంబ్లీకి రాలేదు. ఆ సంఘానికి ఉపాధ్యక్షుడు అసెంబ్లీకి వచ్చారు‘ అని సీఎం ఎద్దేవా చేశారు. రైతు భరోసా పథకంపై వివిధ అంశాలను ఆయన వెల్లడించారు. రైతు భరోసా పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఇందిరాగాంధీకి ఉన్న చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు. రైతు బందు ఉద్దేశం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయడమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రూ. 72 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే, ఈ పథకంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కొనసాగించారు. కేసీఆర్ అనుభవం, నాయకత్వాన్ని మేము అంగీకరిస్తున్నాం. కానీ, కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుసుకోవాలని.. కేవలం గొప్పగా మాట్లాడటం కాదు, పేద రైతు వరకు ప్రభుత్వ పథకాలు అందించాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తన నాయకత్వంలో రైతుల రుణమాఫీ చేయడం విధానాన్ని తెలిపారు. మేము రైతుల రుణమాఫీకి ముందుగానే చర్యలు తీసుకున్నామని, రైతులపై వడ్డీ భారం ఉండకూడదు కాబట్టి మేము ముందుగానే పని చేశామని ఆయన అన్నారు. ఆ తరువాత స్విస్ బ్యాంకులోని బిల్లులపై విమర్శలు గుప్పించిన ఆయన, రాజకీయ నాయకులు స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారు. 8 వేల కోట్లు కూడా లేవని కేసీఆర్ సభలోనే చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చివరగా, తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై కూడా మాట్లాడారు. రూ. 72 వేల కోట్లు అప్పులు చేసిన 16 మంది ముఖ్యమంత్రులు వాటి మీద పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.

# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

- పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన
- అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్
- అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కుటుంబం
- కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు
- రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్ధిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎందరో బలిదానాలతో ఇచ్చిన తెలంగాణను అప్పులకుప్పగా మార్చారని అన్నారు. ఇప్పటికీ అభివృద్ధిని అడ్డుకుంటూ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని, వీరిని ఎలా ఆదర్శంగా తీసుకుని పాలించగలమని ప్రశ్నించారు. అప్పుల కారణంగా వడ్డీలకే సంపాదన సరిపోతోందని లెక్కలతో సహా వివరించారు. గత ఆర్థిక మంత్రి తప్పుడు లెక్కలతో ఆర్‌బిఐని కూడా మోసం చేశారని అన్నారు. అలాగే రైతుబంధు పేరుతో రాళ్లూ రప్పలు, ప్లాట్లు, రోడ్లకు నిధులు ఇచ్చారని అంటూ..ఇప్పుడూ అలాగే చేయాలనడం దుర్మార్గమని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వేలకోట్లు వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్‌ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్‌లెట్ కట్టలేదన్నారు. నాలుగు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్ల పాలనలో బాత్‌రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని పరోక్షంగా కెసిఆర్ గురించి అన్నారు. మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఆర్థికమంత్రిగా ఈటల రాజేందర్ కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలని చూస్తున్నారని, పాలన చేయకుండా, అభివృద్ధి సాగకుండా చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక లగచర్ల కేసుపై పరోక్షంగా మాట్లాడుతూ...పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు. కోట్ల రూపాయలతో లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నా, తప్పేనని అంటున్నారు. కొడంగల్ ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ కోట్లు ఖర్చు చేసి అధికారుల మీద దాడి చేయించారని మండిపడ్డారు. కొడంగల్ లో పరిశ్రమలు పెట్టొద్దా.. ఉద్యోగాలు ఇవ్వొద్దా.. మా పిల్లలు డాక్టర్లు కావద్దా అని అన్నారు. అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతా అని అందుకే చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్కిల్ వర్సిటీ కోసం అదానీ రూ.100 కోట్లు ఇచ్చారు. దీనిపై ప్రతిపక్షం చేసిన నానాయాగీ వల్ల ఆ మొత్తాన్ని అదానీకి తిరిగి ఇచ్చాం. రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం వల్ల రాష్ట్రానికి నష్టం. రెండు సార్లు సీఎం అయ్యి.. వందేళ్ల విధ్వంసం చేసి.. వెయ్యేళ్లకు సరిపడా మీరు సంపాదించుకున్నారు‘ అని సీఎం ఆరోపించారు. తొమ్మిదిన్నర ఏళ్ల భారాస పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారని.. పదేళ్లు కష్టపడి కేసీఆర్ 'కూలేశ్వరం' కట్టారని సీఎం ఎద్దేవా చేశారు.

## మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం

**నాగర్‌కర్నూల్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం నెలకొన్నది. ఆయన తండ్రి మర్రి జంగిరెడ్డి (80) తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి వారి స్వగ్రామం తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లికి తీసువెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

కోరుతూ దాఖలైన పిటిషన్‌లను కోర్టు గతంలో తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో తిరిగి బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలన్న పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్‌లో తిరస్కరించిన సంగతి కూడా తెలిసిందే. మరోవైపు, ఎన్నికల విధానాలు, ఈవీఎంల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్లలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తెరమీదకు తెస్తోంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత కూడా అదే జరగుతోంది. ఇ.వి.ఎం గురించి తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. అయితే, ఎన్నికల సమగ్రతకు సంబంధించి ఈవీఎం అంశం ఒక్కటే లేదు. ఇంకా చాలా అంశాలున్నాయని కాంగ్రెస్ తెలుసుకోవాలి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. వీటిపై మాట్లాడాల్సిన అవసరం చాలా ఉంది. వాస్తవానికి ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు ఈ జాబితాలోకి రాదు. కాంగ్రెస్ ఓ తప్పుడు అంశంపై గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని విడగొట్టుకున్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. ఇ.వి.ఎం లలో అవకతవకల గురించి పదే పదే లేవనెత్తడం ద్వారా ఎన్నికల సమగ్రతకు సంబంధించిన నిజమైన, తీవ్రమైన అంశాలు వెనక్కి పోతున్నాయి. ప్రతిపక్షాల పోలింగ్ ఏజెంట్లు లేని పోలింగ్ బూత్‌లలో, ఒక పార్టీ ఆధిపత్యమే వున్న చోట ఇ.వి.ఎం లను ఎత్తుకుపోవడానికి గల అవకాశాలనేవి వాటిలో ఒకటి. పోలింగ్ ముగిసే సమయంలో చాలా చోట్ల పెద్ద ఎత్తున ఓటింగ్ శాతం నమోదు కావడంపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఇది సందర్భోచితమైన అంశంగా వుంది. ఈ ధోరణిని ఎన్నికల కమిషన్ సంతృప్తికరమైన రీతిలో వివరించడం లేదు. దీనికి తోడు పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు నమోదు కావడం, తొలగించడమనేది కూడా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోన్న ధోరణిగా వుంది. ఎన్నికల కమిషన్ దీన్ని పెద్దగా పట్టించుకోనట్లు కనిపిస్తోంది. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న ఢిల్లీలో, ముస్లిం ఓటర్ల పేర్లను ఎంపిక చేసి మరీ తొలగించినట్లు ఆరోపణలున్నాయి. యు.పి ఉప ఎన్నికల్లో, బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని ఊహించిన ఓటర్లను నిలువరించేందుకు పోలీసులు పక్షపాతంతో వ్యవహరించడం వివాదాస్పదమైంది. ఇక ఎన్నికల షెడ్యూలు అనేది మరో తీవ్రమైన అంశం. ఎన్నికల కమిషన్ దీనిపై పారదర్శకంగా వ్యవహరించడం లేదు. దేశంలో, రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న దేశం ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించింది. దీనివల్ల లబ్ది పొందింది బిజెపి మాత్రమే. ఈ అంశాల్లో కొన్ని స్థానికమైనవి, మరికొన్ని బిజెపి, ప్రతిపక్షం మధ్య గల సామర్థ్య అంతరం భారీగా వుండడానికి సంబంధించినవి. మరికొన్ని ఎన్నికల కమిషన్ కోర్టులో వున్నవి. ఎన్నికల సమగ్రతకు సంబంధించిన వాస్తవిక అంశాలపై ప్రతిపక్షం దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం వుంది. అంతేకానీ ఇ.వి.ఎం లపై భయాలు ఈ వాస్తవిక అంశాలను మరుగుపరిచేవిగా వుండకూడదు.




## -148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు - బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు.. -2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన

**మొదటిపేజీ తరువాయి...**




55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఏసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని %+ూవీ% సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జిఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ , జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. 55%ష్ట్ర +ూ జశీబఅఎఱశ్రీ వీవవ్‌ఱఅస్త్ర ణవషఎవంఱశీఅం%: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ (%చీఱతీఎశ్రీఱ ూఱ్‌ష్ట్రఱతీఱఎఱఅ%) అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. %ూూజ% బ్లాక్‌లు, బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్‌టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్‌టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం (%ఖీశీతీ్‌ఱటఱవస తీఱషవ%)పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా %+ూ% కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్ %ఱ% లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం %+ూ% చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు, 18 శాతం విధించారు. స్విగ్గీ జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం %+ూ%ని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్న 'బీమాపై పన్ను రేటు తగ్గింపు' అంశాన్ని కౌన్సిల్ మరోమారు వాయిదా వేసింది, ప్రజలను నిరాశకు గురి చేసింది. ఈ అంశంపై మంత్రుల బృందం భేటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో తదుపరి పరిశీలన కోసం బీమా అంశాలపై నిర్ణయాన్ని కౌన్సిల్ పోస్ట్‌పోన్ చేసింది. వాస్తవానికి, టర్మ్ పాలసీలు సహా వయోజనలు తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలపై టాక్స్‌ను రద్దు చేసేందుకు మంత్రుల బృందం ఓకే చెప్పింది. సాధారణ ప్రజలు తీసుకునే రూ.5 లక్షల లోపు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపైనా జీఎస్టీని రద్దు చేయాలని, రూ.5 లక్షలు దాటిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలకు ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై కౌన్సిల్ మీటింగ్ ప్రారంభంలోనే చర్చ జరిగినప్పటికీ, మరింత లోతైన చర్చ కోసం వాయిదా వేసింది. తి గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై చర్చించారు. కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదనపై , గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై, కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500-10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదన చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జిఎస్టి మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము" అని బీమాపై జివోఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. శనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మరిన్ని సాంకేతిక చర్చలు అవసరమని కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు. దీనిపై అదనపు చర్చల కోసం మంత్రుల బృందం ను నియమించింది. కాగా సమావేశానికి ఏపీ ఆరి?క మంత్రి పయ్యావుల కేశవ్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్ ల కేటాయింపుల్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. "ఏపీలో రెండు వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఏపీ సీయం చంద్రబాబు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందుతుంది. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రాయలసీమలోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలో తక్కువ వర్షపాతం నమోదవుతుంది. కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఏపీలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయా స్కీంలో భాగంగా ఈఏపీ ప్రాజెక్టుల ద్వారా ఏపీకి రాయితీలు అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఈఏపీ ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90:10 పద్ధతిన పూర్వోదయా స్కీం నిధులను అందివ్వాలి.గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ, ఏవియేషన్ యూనివర్సిటీ, సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్‌టైల్ క్లస్టర్ల ఏర్పాటుకు నిధులివ్వాలి" అని పయ్యావుల కేశవ్ ఈ సమావేశంలో నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు.

# గిరిజన ప్రాంతాలు షూటింగ్‌కు అనుకూలం

## పవన్ కళ్యాణ్



**పార్వతీపురం, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్21 :** గిరిజన ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లకు అందమైన ప్రదేశాలు ఉన్నాయని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇక్కడ షూటింగ్‌ల వల్ల ఖర్చు తగ్గడంతో పాటు, స్థానిక గిరిజనులకు ఉపాధి దక్కుతుందని అభిప్రాయపడ్డారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్న పవన్‌కల్యాణ్ సినీ రంగంపై మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో చాలా సుందరమైన ప్రదేశాలున్నాయని, సినిమా పరిశ్రమ ఇక్కడికి వచ్చి సినిమా షూటింగ్‌లు చేయాలని సూచించారు. విదేశాల్లో ఉండే అందమైన ప్రదేశాలు గిరిజన, ఫ్లలె ప్రాంతాల్లోనూ ఉంటాయని తెలిపారు. ఇటువంటి స్థలాల్లో షూటింగ్‌లు చేస్తే గిరిజనులకు ఉపాధి లభిస్తుందని అన్నారు.

ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు.

పరామర్శించడానికి వెళ్లాను. నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా. అందుకే ఆలస్యంగా వీడియో పెట్టా. డబ్బులు అనేది ఇక్కడ విషయమే కాదు. చాలా ఈవెంట్లు పెట్టాలని అనుకున్నాం. ఈ ఘటన తర్వాత అన్నింటినీ రద్దు చేశాం. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి స్పెషల్ అనుమతి తీసుకుని, మా నాన్నను వెళ్లమని చెప్పాను. అదీ కుదరదని అన్నారు. కుదిరితే సుకుమార్‌గారిని వెళ్లమని చెప్పారు. అదీ కాదన్నారు. నేను ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని అందరూ ఆరోపిస్తున్నారు. కానీ, నా క్యారెక్టర్‌ను చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారు. ఇది మాత్రం మనసుకు తీసుకోలేకపోతున్నా. మీరు థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేయాలని నేను సినిమాలు చేస్తున్నా. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే ఫిజియో థెరపీ చేయించాలని అనుకున్నాం. తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం' 'నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు. 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవం ఒక రాత్రిలో పోగొట్టారు. అందుకు బాధగా ఉంది. అంతేగానీ, నాకు ఎవరిపైనా వ్యక్తిగతంగా కోపాలు లేవు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన చిక్కులు ఉన్నందున మీ ప్రశ్నలన్నింటికీ త్వరలోనే సమాధానం చెబుతా' అని అల్లు అర్జున్ అన్నారు. 'దయచేసి అర్థం చేసుకోండి. న్యాయపరమైన సమస్యలు ఎదురవుతాయనే ఉద్దేశంతోనే మీ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అల్లు అర్జున్ వెళ్లిపోయారు.

దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా,



ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.

# రైతు భరోసాపై చర్చ



**హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** ఏడో రోజు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు. శాసనమండలి ముందుకు నాలుగు సవరణ బిల్లులు వచ్చాయి. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల సవరణ బిల్లులు, పంచాయతీ రాజ్ సవరణ బిల్లు, భూ భారతి సవరణ బిల్లులు వచ్చాయి. ఇక హైదరాబాద్ అభివృద్ధిలో ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. హైదరాబాద్‌లో ఏడాదిలో మౌలిక వసతుల కల్పనపై చర్చించాలని తీర్మానం ఇచ్చింది. మహాలక్ష్మీ పథకంపై చర్చించాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది.

# టవర్ ఎక్కిన హోంగార్డు





**హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తమకు ఉద్యోగాలివ్వాలని ఓ మాజీ హోంగార్డు ఆందోళనకు దిగారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దిగేది లేదంటూ హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియం వద్ద టవర్‌పైకి ఎక్కి భీష్మించుకు కూర్చున్నారు. రోడ్డుమీద పడ్డ తమ జీవితాలను ఆదుకోవాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో హోంగార్డుగా విధులు నిర్వహించిన వీరాంజనేయులు.. టవరెక్కి ఆందోళనకు దిగారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో విధులు నిర్వహించానని చెప్పారు. 250 మంది హోంగార్డులను సమైక్య పాలకులు అన్యాయంగా తొలగించారని తెలిపారు. పదేండ్లపాటు విధులు నిర్వహించామని వెల్లడించారు. అప్పట్లో అన్ని డిపార్ట్‌మెంట్లలో విధులు నిర్వహించామని, తమకు గుర్తింపుగా సర్టిఫికెట్లు, బ్యాంక్ అకౌంట్లు, హెల్త్ కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని తమపై కక్షగట్టిన ప్రభుత్వం విధుల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అధికారంలోకి రాగానే తమను విధుల్లోకి తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. ఏడాది గడుస్తున్నా తమను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తమ గురించి అసెంబ్లీలో చర్చించాలని, తొలగించిన 250మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకొని తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు..?

## గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది



**హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. రైతుభరోసాపై ప్రభుత్వం చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుబంధు రూ. 21,283 కోట్ల దుర్వినియోగం జరిగిందని మంత్రి తుమ్మల చెప్పారని, 2019–20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలని మంత్రే చెప్పారని గుర్తు చేశారు. 2020–21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలు అని మీరు ఇచ్చిన నివేదికలో ఉందని, రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం 2 కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు.నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారన్నారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పత్తి 45 లక్షల ఎకరాల్లో పండుతుందని, ఈ పంట కాలం 8 నెలలు, మరి పత్తి రైతుకు ఒకటే పంటకు ఇస్తారా..? రెండు పంటలకు ఇస్తారా..? అలాగే కంది పంట కాలం కూడా 8 నెలలు.. కాబట్టి కంది పంటకు ఒకటే సారి ఇస్తారా..? రెండు సార్లు ఇస్తారా..? లేదా అనేది చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల ఎందుకు ప్రస్తావించారని నిలదీశారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకం అయితే.. 25 శాతం మంది రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు పాటించమని మంత్రి తుమ్మల చెబుతున్నారని, మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు..? రైతుబంధుకు కోతలు పెట్టం అనుకుంటే ఎందుకీ చర్చ. కంది, పత్తి 8 నెలల పంట. పామాయిల్ పంటను విపరీతంగా ప్రోత్సహించామన్నారు. పామాయిల్ పంటకు, మామిడి తోటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇవ్వరా..? రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మూడు పంటలు సాగు చేసే వారు ఉన్నారన్నారు. మరి మూడు పంటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇదే శాసనసభలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడో పంటకు ఎందుకు ఇవ్వరు అని మా ప్రభుత్వాన్ని నిలదీశారు. కాబట్టి మూడో పంటకు రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? అనే దానిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# స్వీట్ షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం వ్యాన్

**నల్లగొండ, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** నల్లగొండ జిల్లా దేవరకొండలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున దేవరకొండ శివార్లలోని పెద్ద దర్గా వద్ద వేగంగా దూసుకొచ్చిన డీసీఎం అదుపుతప్పి స్వీట్ షాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులను అబ్దుల్ ఖాదర్, హాజీ, నబీనగా గుర్తించారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణంగా తెలుస్తున్నది. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సత్యసాయి జిల్లాలో..

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గుడిబండ, అమరాపురం మండలాలకు చెందిన 14 మంది మినీ వ్యాన్‌లో ఇటీవలే తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మళ్లీ తమ స్వగ్రామాలకు తిరిగి వస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున.. మడకశిర మండలం బుళ్లసముద్రం వద్ద ఆగి ఉన్న లారీని వారి వాహనం ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 14 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందే

**నల్లగొండ, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** భూభారతి బిల్లుపై స్వల్పకాలిక చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంగా భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయని విపక్ష సభ్యులు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చైర్మన్ సూచించారు. అదేవిధంగా ప్రొటోకాల్ అమలులో అలసత్వం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2024 బిల్లును, తెలంగాణ పంచాయతీరాజ్ బిల్లును మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ కొనసాగుతున్నది.

# నీటి సంఘాల ఎన్నికలు చెంపపెట్టు

## మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్21:** ఆరేళ్ల తర్వాత నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికల్లో అన్నదాతలకు అఖండ విజయం చేకూరిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్, అయన పార్టీకి ఈ ఎన్నికలు ఒక చెంపపెట్టు లాంటివని వ్యాఖ్యానించారు.కూటమిలోని అన్ని పార్టీల ఐఖ్యతకు అన్నదాతలు ఏకపక్షంగా మద్దతు పలికారన్నారు. సాగు నీటి సంఘాల ద్వారా రైతులకు రైతు బిడ్డలే సేవ చేసుకునేలా దాదాపు 60 వేల మందికి సాగునీటి రంగంలో ప్రాతినిధ్యం కల్పించామని.. ఇదీ నిజమైన రైతు ప్రభుత్వం అని అన్నారు. నీటిపారుదల వ్యవస్థ మరింత బలపడేందుకు అన్నదాతలు ఎంతో దోహదపడతారని ఆకాంక్షించారు. మొన్నటి సాధారణ ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిస్తే, ఇప్పుడు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్‌రేట్‌తో ఏకగ్రీవంగా విజయం సాధించామన్నారు. రైతుల సహకారంతో రాబోయే రోజుల్లో సాగు నీటి రంగాన్ని బలోపేతం చేసి, ప్రతి ఏకరాకు నీరు అందించి సిరుల పంటలు పండిస్తామని మంత్రి వెల్లడించారు.

లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా షేక్ మున్నీని క్షేమంగా రాష్ట్రానికి తిరిగి తీసుకువచ్చి ఆమె కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. తమ సమస్యను ఎక్స్ ద్వారా తెలిపిన వెంటనే స్పందించి.. మంత్రి లోకేష్ చేసిన సాయం పట్ల బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.



గురవుతుందని అది వారి యొక్క మానసిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం కలుగజేస్తుందని ఆమె వివరించారు. కక్షలు, పంతాలు, పట్టింపులు, కర్కశ స్వభావానికి దూరంగా ఉండాలని ఒక వ్యక్తి నేరం చేశాడా లేదా అనేది న్యాయస్థానంలో రుజువు కాకపోయినప్పటికీ అతని మనస్సాక్షికి ఖచ్చితంగా తెలుస్తుంది అన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక మంది ఖైదీలకు ఉచిత న్యాయ సహాయాన్ని ఇప్పటికే అందించామని భవిష్యత్తులో కూడా అదే వరవడి కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఇంకా జైలులో ఏదైనా సమస్యలు ఉంటే తనకు ప్రత్యక్షంగా లేఖ ద్వారా తెలియపరచాలని ఆమె ఖైదీలకు సూచించారు. సబ్ జైలును క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె సబ్ జైలు యొక్క నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, రామినేని వెంకటేష్, జిల్లా ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులు సత్యనారాయణ పిళ్ళే , వెంకటరత్నం, భట్టిపల్లి ప్రవీణ్, సబ్ జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, జైల్ సిబ్బంది మంత్రిప్రగడ సీతా రామచంద్రరావు, ప్రవీణ్, రామకృష్ణ, సైదిరెడ్డి, మౌలాబి, శారద, న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది కవిత, సుశీల, జానయ్య, పారా లీగల్ వాలంటీర్లు ఖాసీం, అమల తదితరులు పాల్గొన్నారు.

8712686019 సంప్రదించవచ్చని పత్రిక ప్రకటనలో తెలిపారు.

# మంత్రి చొరవతో ప్రాచీన బావి పునరుద్ధరణ




అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21: మన సాంస్కృతిక వారసత్వాన్ని, చారిత్రక సంపదను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపుతో ఆ గ్రామస్థులంతా కదిలారు. చేయిచేయి కలిపి చెత్తచెదారంతో నిండిన ప్రాచీన బావిని పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకువచ్చారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం గువ్వలకుంట గ్రామంలో పురాతన కాలం నాటి దిగుడుబావి ఉంది. అద్భుతమైన శిల్పకళతో ఒకప్పుడు దేదీవ్యమానంగా వెలుగొందిన బావి నేడు చెత్తచెదారంతో నిండి ఉంది. దారుణమైన దుస్థితిలో ఉన్న పురాతన బావిని చూసిన వారికి ఎవరికైనా బాధ కలుగుతుంది. బావి దుస్థితిపై వీడియోను ఓ వ్యక్తి ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు తెలియజేయడంతో ఆయన సత్వరమే స్పందించారు. ప్రాచీన కట్టడాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, బావిని పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకువస్తామని, భవిష్యత్ లోనూ సంరక్షిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి స్పందనతో సమిష్టిగా తరలివచ్చిన గ్రామస్థులు చేయిచేయి కలిపి బావిలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించారు. పురాతన బావికి పూర్వవైభవం తీసుకువచ్చారు. ప్రాచీన శిల్పకళ సంరక్షణ పట్ల మంత్రి లోకేష్ చొరవను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.

# ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21 : అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాహితీ హై స్కూల్ సూర్యాపేట నందు జ్ఞానవిద్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీం ఎస్సై నీలిమ విచ్చేసి ప్రారంభించారు.ఎస్సై నీలిమ మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తుల వేర్వేరు కారణాల వలన జీవన విలువలు ధ్వంసమై మానవ సంబంధాలు, నైతిక జీవన విధానాలు దెబ్బతీస్తున్నాయని తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా రోజుకు ఒక గంట కేటాయించి యోగా ధ్యానంపై దృష్టి పెడితే ఆనందకరమైన సంపూర్ణ జీవితం లభిస్తుందని తెలిపారు. ధ్యాన గురువులు పాటి మహేందర్ రెడ్డి జ్ఞానవిద్యపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యోగ, ధ్యానం వలన డ్రగ్స్ కు, మద్యం మత్తు పానీయాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితి హై స్కూల్ కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రాంగి కాళిదాసు, షేక్ యూసుఫ్, యలగందుల రామకృష్ణ, పాటి సంధ్య, మద్ది వినయ్ రెడ్డి, ఉపాధ్యాయులు , విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో పడి పూజ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21: భక్తి పారవశ్యంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని శభరి నగర్ లో ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, సీనియర్ జర్నలిస్ట్ తోట నర్సయ్య, వెంపటి పురుషోత్తం గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, పూలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధన చేసి పూజలు చేస్తే స్వామి వారి ఆశీస్సులు పొంది ప్రతి ఫలం పొందుతారని అన్నారు. వంటి పూట భోజనంతో అనునిత్యం పూజలు చేస్తూ కఠిన దీక్షలు చేస్తున్న వారికి అయ్యప్ప స్వామి వారి ఆశీషులు తప్పక ఉంటాయన్నారు. నిష్టతో పూజలు చేసి, ఎల్లవేళలా స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి పడి పూజ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి గత 37 రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, సీనియర్ జర్నలిస్ట్ తోట నర్సయ్య, వెంపటి పురుషోత్తం ప్రత్యేకంగా అభినంచారు. ఆధ్యాత్మిక జీవితంతో వ్యక్తి సన్మార్గంలోకి వస్తారని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. లోకాలను కాపాడే ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహముతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పవిత్రమైన అయ్యప్పస్వామి మాలధారణకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుదని ఆయన తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో లోక కల్యాణం కోసం పూజ కార్యక్రమలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. హరిహారసుతుడు అయ్యప్పస్వామి అనుగ్రహముతో ప్రజలందరు ఆయురాగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని వారు తెలిపారు. స్వాములు అందరూ కలిసి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# సెంట్రల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు ఘనంగా సన్మానం



సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21: హైదరాబాద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంటర్ల కమిటీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతనంగా రాష్ట్ర కమిటీ సభ్యుల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఇతర 28 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జిల్లాల అధ్యక్షులు పాల్గొని సెంట్రల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన బాడి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అధ్యక్షులు దేవానంద్ సమరసేన, రాష్ట్ర సెంట్రల్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పోరం అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. సీఎం కప్ 2024 లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున రాజన్న సిరిసిల్ల జిల్లాలో వాలీబాల్ పోటీలు సిరిసిల్ల మినీ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఇందులో పెద్దపల్లి, జగిత్యాల కరీంనగర్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన వాలీబాల్ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది . ఇట్టి వాలీబాల్ పోటీల్లో ఉమెన్ విభాగంలో కరీంనగర్ జిల్లా ప్రథమ బహుమతి, రాజన్న సిరిసిల్ల ద్వితీయ బహుమతి పొందుకోవడం జరిగింది అలాగే మెన్ విభాగంలో రాజన్న సిరిసిల్ల ప్రథమ బహుమతి, జగిత్యాల జిల్లా ద్వితీయ బహుమతి పొందుకోవడం జరిగింది ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ ను బహూకరించారు. ఇట్టి కార్యక్రమంలో దాదాపు 150 మంది క్రీడాకారులు నాలుగు జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది.. ఇటీ కార్యక్రమంలో కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ గిన్ని లక్ష్మణ్ , గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. సిరిసిల్ల వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కుమార్ రావు గారు జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రావు గారు మరియు జనరల్ సెక్రెటరీ వాలీబాల్ అసోసియేషన్ ఎం.కృష్ణారెడ్డి గారు , చీఫ్ అడ్వైజర్ వాలీబాల్ అసోసియేషన్ సిరిసిల్ల గుడ్ల రవి గారు మరియు వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్యాం కుమార్ గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి గారు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్, డివైఎస్ఓ. ఏ రాందాస్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జిల్లాలో పర్యటనకు ఉపరాష్ట్రపతి

**-సి ఎస్.శాంతి కుమారి**

మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21: మెదక్ జిల్లలో ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికి లో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి గౌరవ ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని పర్యటన కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంత%శీ% చేయాలని సిఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులకు తెలిపారు. శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన లో ఏలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 నుంచి 4:15 వరకు రెండు గంటల పాటు మెదక్ జిల్లాలో ఉంటుందని, ఈ కార్యక్రమానికి పోలీసు, వైద్య ,ఆర్ అండ్ బి, ఇతర శాఖల సమన్వయంతో పని పనిచేస్తామన్నారు.ట్రాఫిక్ నియంత్రణ చేసి, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,డయాస్ ను అలంకరిస్తామన్నమని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ సి స్ శాంతి కుమారి కి వివరించారు. జిల్లా ఎస్ ,పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీ స్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ -21 ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండలంలోని పోతుగల్ లో అధికారులు సర్వే చేస్తుండగా, శనివారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన కింద జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్జీదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత గ్రామాలు, మున్సిపాలిటీలోని వార్డుల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే చేస్తున్నారని వివరించారు. క్షేత్ర స్థాయిలో అన్ని వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. సర్వేకు వచ్చే అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు.

# నాన్ గెజిటెడ్ యూనియన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21: జిల్లా కల్లెక్టర్ కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, సూర్యాపేట జిల్లా ఆద్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డా. పి. రాంబాబు పాల్గొని కేక్ కట్ చేసి, కేకును ఉద్యోగులకు తినిపించి, మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులంతా కలసి మెలసి ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను క్షత్ర స్థాయిలో సక్రమంగా ప్రజలకు అంధించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో టి.ఎన్.జి.వోస్ యూనియన్, సూర్యపేట జిల్లా అద్యక్ష, కార్యదర్శులు ఎస్. కె జానీమియా, దున్న శ్యామ్, ఏఒ సుదర్శన్ రేడ్డి, డి. యం హెచ్. ఓ కోట చలం, డి టి డబ్ల్యూ ఓ కొమ్ము శంకర్, సి. పి. వో ఎల్. కిషన్, డి ఏం డబ్ల్యూ ఓ , టి జి ఓ వైస్ ప్రెసిడెంట్ జగదీష్ రెడ్డి, జిల్లా హర్టీకల్చర్ అధికారి నాగయ్య, కె. శ్రీనాద్, ఎం.సైదులు, ఏ.సతీష్, ఏ.సైదులు, బి.వెంకటయ్య, పి. శోభారాణి, నిఖిలేశ్వరి, నాల్గవ తరగతి ఉద్యోగులు మరియు ఔట్ సోర్కింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పలే ప్రకృతి వనంన్ని పరిశీలించిన: జిల్లా కలెక్టర్

జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21: పెగడపల్లి మండల కేంద్రం మరియు బతికేపల్లి పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం కంపోస్ట్ డంపింగ్ యార్డును శనివారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలని సూచించారు. వైకుంతధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నీటి సదుపాయంలో ఇబ్బంది లేకుండా చూడాలని, మూత్రశాల గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రహరీ గోడ వరకు పూర్తిస్థాయిలో పిచ్చి మొక్కలు తొలగించి మంచి మంచి పూల మొక్కలను పెట్టాలని సూచించారు. అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని. డంపింగ్ యార్డ్ చుట్టూ పరిశీలుస్తూ చెత్త వ్యర్థాలను పడేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పెగడపల్లి మండలం ఐతుపెల్లి గ్రామంలో నర్సరీని, అలాగే జామ తోటను పరిశీలించి, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. ఇంకా రకరకాల పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, డిపిఓ, రఘు వరుణ్,ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కోటా వర్తించదంటూ తెచ్చిన జీవో 148, 149లను హైకోర్టు కొట్టివేసింది. తెలంగాణలో ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్/బీఏఎంఎస్ చేసినవారికి ఇకపై పీజీలో స్థానిక కోటా పరిధిలోనే ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. అదేవిధంగా తెలంగాణలో స్థానికులై ఉండి.. రాష్ట్రం వెలుపల ఎంబీబీఎస్ చదివిలన, ఇన్ సర్వీసు(తెలంగాణలో సివిల్ సర్జన్లుగా చేస్తున్న) అభ్యర్థులకు సైతం రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది. తెలంగాణలో విద్యకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేసింది. 2021 పీజీ మెడికల్ ప్రవేశాల నిబంధన 8కి సవరణ చేసి ఈ ఏడాది అక్టోబరు 28న ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 148, 149లను సవాలు చేస్తూ హైకోర్టులో 90కిపైగా పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. ప్రస్తుత పిటిషనర్లలో దాదాపు అందరూ ఏపీ, రాజస్థాన్‌లలో ఎంబీబీఎస్ పూర్తిచేసినవారే ఉన్నారు. వీరితోపాటు చైనా తదితర దేశాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసి తెలంగాణలో ఇన్ సర్వీస్ అభ్యర్థులుగా సేవలందించినవారు కూడా.. తమను స్థానిక కోటా కింద తిరస్కరించడంపై పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి తాజాగా 106 పేజీల తీర్పును వెలువరించింది. రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాలని కానీ.. మార్చాలని కానీ రాష్ట్రపతిని ప్రభుత్వం కోరలేదు. ఈ క్రమంలో రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 95 మేరకు.. తెలంగాణలో రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తించవన్న వాదన అంగీకారయోగ్యం కాదు. ఆ చట్టంలోని సెక్షన్ 101 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రభుత్వం అన్వయించుకోలేదనే వాదన సరికాదు. అందువల్ల చదువులకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు రాష్ట్రానికి వర్తిస్తాయి.స్థానికత ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలన్న విధానం పూర్తిగా తొలగించాల్సింది కాదు. పీజీ కోర్సుల్లో స్థానికత ఆధారంగా ప్రవేశాలు కల్పించే వెసులుబాటు ఉంది. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు.. నాన్-లోకల్ కేటగిరీలో రాష్ట్రంలో ఎంబీబీఎస్‌లో చేరినవారు స్థానిక కోటా కింద పీజీలో ప్రవేశాలకు అర్హులుకాదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 6 నుంచి ఇంటర్ వరకు రాష్ట్రంలో



చదివినవారికే స్థానిక కోటా కింద ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు లభిస్తాయి. వారికే పీజీ ప్రవేశాల్లో స్థానిక కోటా కింద అర్హత లభిస్తుందన్న వాదన చట్టవిరుద్ధం. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నాలుగేళ్లు స్థానికంగా చదువుకున్నట్లయితే స్థానిక అభ్యర్థిగా పరిగణించాలి. ప్రభుత్వ జీవోలు రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం. రాష్ట్ర విద్యాసంస్థల నియంత్రణ చట్టంలోని సెక్షన్ 3(2)కు సైతం విరుద్ధం. 2021 చట్టంలోని నిబంధన 8 ఇన్ సర్వీసు అభ్యర్థులకు పూర్తిస్థాయి నిషేధం కల్పించలేదు. ఇందులో నిబంధన 1, 6, 8ల మధ్య తేడాలేదు. ఒకసారి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమయ్యాక నిబంధనలను సవరించడం సరికాదు. ఈ కారణాలతో జీవో 148, 149లను కొట్టివేస్తున్నామని తీర్పులో ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు వెలువరించిన స్థానికత తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. ప్రభుత్వ జీవోలపై విద్యార్థులు కోర్టును ఆశ్రయించడంతో రాష్ట్రంలో కాళోజీ వర్సిటీ పీజీ ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇప్పటివరకూ వెలువరించలేదు. విద్యార్థుల మెరిట్ జాబితా కూడా పెండింగ్‌లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న నిర్ణయంతో రాష్ట్రంలో పీజీ కౌన్సెలింగ్ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. హైకోర్టు తీర్పుపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను వివరణ కోరగా ఏజీ

## కాంగ్రెస్ నేతలతో జగన్ మంతనాలు

**అనంతపురం,** యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 : రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. ఎప్పుడు.. ఎవరు ఏ పార్టీలోకి జంప్ అవుతారో తెలీదు. కాకపోతే పైచేయి సాధించేందుకు మాత్రం ఎత్తుకు పైఎత్తులు వేస్తుంటారు. ప్రస్తుతం ఏపీలో అదే జరుగు తోంది. ఏపీలో కాంగ్రెస్ కోలుకోకుండా దెబ్బతీసే ప్రయత్నాల్లో జగన్ నిమగ్నమైనట్లు తెలుస్తోంది.రాజకీయాల్లో ఎత్తులు వేయడంలో జగన్‌కు తిరుగులేదని కొందరు చెబుతుంటారు. గడిచిన ఐదేళ్లలో అదే చేశారు. ఫలితం రివర్స్ అయ్యింది. పార్టీ నుంచి నేతలు వలస పోవడంతో ఏం చెయ్యాలో తెలియక దిక్కుతోచని స్థితిలోపడ్డారు మాజీ సీఎం. ప్రత్యర్థులను ఎదుర్కొనే బదులు పార్టీ బలంగా ఉండేలా స్కెచ్ వేశారు.ఐదేళ్ల జగన్ పాలనను చూసిన ఆ పార్టీ నేతలు.. ఫ్యాన్‌కు లైఫ్ లేదనే భావనకు వచ్చారు. ఈక్రమంలో వలస బాట పడుతున్నారు. వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ చాపకింద నీరులా విస్తరిస్తూ వస్తోంది. ఈ పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు కొత్త స్కెచ్ వేశారట జగన్. కాంగ్రెస్ నేతలను రప్పించుకుంటే ఆ పార్టీ బలహీనమవుతుందని ఆలోచన చేస్తున్నారట.జగన్ ఆలోచనకు తగ్గట్టుగా అంతా జరుగుతున్నట్లు కనిపిస్తోంది. బుధవారం కర్నూలు లో వైసీపీ ప్రధాన కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి కూతురు వివాహ రిసెప్షన్‌కు వెళ్లారు అధినేత. వైసీపీ నేతలతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వాటిలో కాంగ్రెస్ మాజీ పీసీసీ చీఫ్ శైలజానాథ్ ఉన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలతో జగన్ మంతనాలు చేసినట్టు ఓ వార్త గుప్పుమంది. దాదాపు అరడజను నేతలతో మాట్లాడారట. మాజీ పీసీసీ చీఫ్ రేపోమాపో వైసీపీలో చేరుతారనే ప్రచారం ఊపందుకుంది. శైలజానాథ్‌తోపాటు మరికొందరు నేతలున్నట్లు అంతర్గత సమాచారం.జగన్ ఆలోచన కూడా అదే. కాంగ్రెస్ పార్టీ కోలుకుంటే వైసీపీ ఉండదని భావిస్తున్నారట. తన చెల్లెలు షర్మిలను రాజకీయంగా అడ్డుకట్ట వేస్తే తనకు తిరుగు వుండదని మాజీ సీఎం ఆలోచన. అటు కాంగ్రెస్‌ను వీక్ చేసినట్టు ఉంటుంది.. ఇటు వైసీపీ బలంగా ఉన్నట్లు కనిపిస్తోందని ఫ్యాన్ పార్టీ నేతల భావన. వైసీపీ స్కెచ్ నేపథ్యంలో వైఎస్ షర్మిల ఏ విధంగా ముందుకెళ్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం చర్లపల్లి 26 రైళ్లు ఆగుతున్నాయి. వాటిల్లో ముఖ్యంగా కృష్ణా ఎక్స్‌ప్రెస్, గుంటూరు ఇంటర్‌సిటీ, కాగజ్‌నగర్ ఇంటర్‌సిటీ, మిర్యాలగూడ ఎక్స్‌ప్రెస్, పుష్-పుల్, శబరి ఎక్స్‌ప్రెస్, శాతవాహన, కాకతీయ ఎక్స్‌ప్రెస్, లింగంపల్లి, రేపల్లె ప్యాసింజర్, ఘట్‌కేసర్ ఎంఎంటీఎస్ రైళ్లు ఉన్నాయి.చర్లపల్లి నుంచి రైళ్ల రాకపోకలతో హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై భారం తగ్గనుంది. అయితే.. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం అయిన తర్వాత స్టేషన్‌కు చేరుకునే మార్గంలో.. రోడ్ల విస్తరణ చేపట్టి ప్రజారవాణాను మెరుగుపరచాలనే డిమాండ్ ఉంది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపితే.. ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది.హైదరాబాద్‌కు తూర్పున చర్లపల్లి టెర్మినల్‌ను నిర్మించారు. దీనికి దగ్గర్లోనే ఘట్‌కేసర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్ ఉంది. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు భావిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్లపల్లి టెర్మినల్‌కు చేరుకునే అవకాశం ఉందని.. అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్, ప్రజా రవాణా వాహనాలు సులువుగా చేరుకునే అవకాశం ఉంటుంది.చర్లపల్లి రైల్వే స్టేషన్ పనులు పూర్తైన నేపథ్యంలో రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చిందని తెలుస్తోంది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చిందని సమాచారం.మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ - ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, గోరఖ్‌పూర్ - సికింద్రాబాద్ - గోరఖ్ పూర్ ఎక్స్‌ప్రెస్, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్‌లు చర్లపల్లి నుంచి రాకపోకలు సాగించే అవకాశం ఉంది.

# విశాఖ రైల్వే జోన్ వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?




విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు పక్రియ వచ్చింది. టెండర్ల పక్రియ మొదలు కావడంతో ఇక రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేటట్లు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొచ్చు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు. ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించి దక్షిన కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎ÷-లోర్లు ఉంటాయి. క్కడ దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాధికారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాఫ్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, ఆడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం. దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్శబ్దం గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ - జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు. చిన్న విషయాలకే అగ్గి బుగ్గి అన్నట్టుండే ఆంధ్ర రాజకీయాల్లో ఎంత వివాదం రేగాలి? ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువంటిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్. దానీ ఎపిసోడ్, అందులోనూ ఆంధ్రతో ఉన్న బంధం గురించి జాతీయ స్థాయి మీడియాలో చర్చ జరుగుతున్న వేళ అసెంబ్లీలో చంద్రబాబు క్లుప్తంగా స్పందించారు. జగన్ మీద ఎప్పుడూ మాట్లాడే ఆరోపణలకే పెద్దపీట వేసి అదానీ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి గౌతమ్ అదానీ అత్యంత దగ్గరి వ్యక్తి. ఇక ఎన్‌డీఏలోనూ చంద్రబాబు ఉన్నారు. నరేంద్ర మోడీతో ఆయన రాజకీయ సావాసం చేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోనూ టీడీపీ, బీజేపీలు భాగస్వాములు. ఇప్పుడు అదానీ మీద ఆరోపణలు చేస్తే నరేంద్ర మోదీ మీద మాట్లాడినట్లే అనుకోవచ్చు. అందువల్ల చంద్రబాబు నాయుడు అదానీ ఇష్యూ గురించి మాట్లాడేందుకు పెద్దగా ఇష్టపడటం లేదనిభావించాలి. చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటానికి మరొక కారణం కూడా ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెడితే, ఇప్పుడు చంద్రబాబు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల అదానీ గ్రూప్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నుంచి ఈ విషయంపై తీవ్రంగా స్పందన ఆశించలేం. మొత్తంగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి, అటు ప్రధాని నరేంద్ర మోదీకి ఇబ్బంది కలగకుండా ఉండటానికి చంద్రబాబు నాయుడు నామమాత్రంగా స్పందించారని అనుకోవచ్చు. ఏదేమైనా అదానీ ముడుపుల కేసు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 1,750 కోట్ల రూపాయలు అదానీ నుంచి డబ్బులు తీసుకుందని చంద్రబాబు నాయుడుకు వకాల్తా పుచ్చుకునే మీడియా సంస్థలు వార్తలు ప్రచురిస్తున్నాయి. కానీ చంద్రబాబు గట్టిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే జగన్ గురించి మాట్లాడితే అదానీ గురించి మాట్లాడినట్టే.. అంటే అద్గి÷నైల్‌గా నరేంద్ర మోడీ గురించి మాట్లాడినట్టే. ఇది బాబుకు ఇరకాటమే. వాస్తవంగా చూస్తే చంద్రబాబు సీరియస్‌గానే స్పందించాలి. ఎందుకంటే ఆ ఆరోపణ చిన్నది కాదు. గత ప్రభుత్వంలోని కీలక అధికారి తీసుకున్నారన్నది నిజమే అయితే అది ప్రజల సొమ్ము.. ఈ విషయమై చంద్రబాబు కేసు కూడా పెట్టొచ్చు. కానీ అదానీకి దెబ్బ తగిలితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్న బీజేపీతో బాబు కలిసి ఉండటం వల్ల అదానీ వ్యవహారంలో ఆయన ఇరకాటంలో పడ్డారు. క ఈ ఆరోపణల మీద వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా నేరుగా స్పందించలేదు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజు ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. అదానీ ముడుపులు ఇచ్చినట్టు మీడియాల్లో వచ్చిన వాదనలు, వార్తలపై పార్టీ పరంగా వివరణ, ఖండన మాత్రం నాలుగురోజుల కిందటే వెలువడింది.

## హైదరాబాద్ నగరంలో రేపు, ఎల్లుండి నీటి సరఫరా బంద్



హైదరాబాద్ : బోరబండ నుంచి లింగంపల్లి వరకు ఉన్న 800 డయా ఎంఎస్ పైపులైన్‌కు సఫ్దార్ నగర్ వద్ద లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీని అరికట్టడానికి ఈ నెల 22 (ఆదివారం)న ఉదయం ఆరు గంటల నుంచి మరుసటి రోజు 23 (సోమవారం) వరకు మరమ్మతు పనులు చేపడుతున్నట్లు జల మండలి అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 24 గంటల పాటు పలు ప్రాంతాలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్పీఆర్ హిల్స్ సెక్షన్‌లోని జైవంత్ నగర్, సునీల్ నగర్, వీకర్స్ సెక్షన్, మహాత్మా నగర్, వినాయక్ నగర్, హబీబ్ ఫాతిమా నగర్ ఫేజ్-1, ఫేజ్-2, ఇంద్రనగర్, టి.అంజయ్య నగర్, బాబా సైలానీ నగర్, భరత్ నగర్, గాయత్రి నగర్, అల్లాపూర్, అజీజ్‌నగర్, శివ బస్తీ, మిరాజ్ నగర్, పద్మావతి నగర్, గాయత్రి నగర్, తులసి నగర్, వివేకానంద నగర్, పర్వత్‌నగర్, రామారావు నగర్, హరి నగర్, శివాజీ నగర్, ఆర్కే సొసైటీ, రాధాకృష్ణ నగర్, కేఎస్ నగర్, రాణా ప్రతాప్ నగర్, గణేశ్ నగర్ ప్రాంతాలలో నీటి సరఫరా ఉండదన్నారు. ఈ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా అగ్రికల్చర్ అధికారులతో సమీక్ష సమావేశం



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 21: కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా అగ్రికల్చర్ ఏవోలు ,డి సి ఓ లు , హార్టికల్చర్, అధికారులతో శనివారం రోజున సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్లస్టర్ వారిగా ఆయిల్ ఫామ్ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వానకాలం సీజన్ క్రాప్ బుకింగ్ మండలాల వారిగా నమోదు వివరాలను తెలుసుకొని పూర్తిస్థాయిలో జిల్లాలో క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఈ కేవైసీ కానీ 2600 మంది రైతులకు కచ్చితంగా వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. అలాగే రైతుల యొక్క ఆధార్ కార్డు లింక్ కూడా పూర్తి చేయాలి అని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం ఆయిల్ ఫామ్ సాగును క్లస్టర్ల వారిగా రైతులను మోటివేట్ చేస్తూ రైతులతో ఆయిల్ ఫామ్ సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ క్లస్టర్ల వారిగా ఆయిల్ ఫామ్ సాగుని పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, అగ్రికల్చర్ ఏవోలు, డి సి ఓ లు, హార్టికల్చర్, అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**కాకినాడ, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21 :** రాష్ట్రంలోని ఎక్కడ చూసినా సానా సతీష్ పేరే వినబడుతోంది. టీడీపీలోనూ, రాష్ట్రంలోనూ ఈయనెవరనే చర్చోపచర్చలు జరిగిపోతున్నాయి. కీలకమైన రాజ్యసభకు టీడీపీ ఈయనను పంపడమే అందుకు కారణం. టీడీపీలో రాజ్యసభకు ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై చంద్రబాబు చాలా ఆలోచన చేస్తారు. పార్టీకి సేవలందించిన వారిని ఎంపిక చేస్తారు. సీనియర్లను రాజ్యసభకు పంపుతారనే ముద్ర చంద్రబాబుపై ఉంది. కానీ ఇప్పుడు సానా సతీష్‌ను రాజ్యసభకు పంపడంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. టీడీపీలో ఆయనేమీ పేరు మోసిన నేత కాదు. టీడీపీలో చాలా మందికి ఆయనెవరో తెలియదు. కానీ రాజ్యసభ ఎంపీ పదవీ కట్టబెట్టడంతో ఇప్పుడు టీడీపీలో రచ్చ మొదలైంది. 1. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామానికి చెందిన సానా సతీష్ బాబు.. 1972 ఆగస్టు 19న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సానా సుబ్బారావు, సత్యప్రభ, ఆయన భార్య నాగజ్యోతి, ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సానా సతీష్ పాలిటెక్నిక్ డిప్లొమా చేశారు. సతీష్ చదువుకుంటున్న రోజుల్లో అండర్-15 కాకినాడ క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించారు. 2. తండ్రి సుబ్బారావు విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పని చేసేవారు. ఆయన మరణించడంతో 1994 కారుణ్య నియామకాల్లో విద్యుత్ పేరు మీద ఉన్నయంటా. ఇది ఆయన తన అఫిడవిట్లో పెట్టారు. 3. ఆ తరువాత ఉన్న వ్యక్తుల పరిచయాలతో 2005లో ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాద్‌కు మకం మార్చారు. అక్కడ ప్రముఖ క్రికెటర్ చాముండేశ్వరీనాథ్ వంటి ప్రముఖులతో ఏర్పడిన పరిచయాలతో.. ఆలిండియా క్రికెట్ అసోసియేషన్ మ్యూజియం కమిటీ సభ్యుడిగా వ్యవహరించాడు. మందలో ఒకడిగా కాదు. వందలో ఒకడిగా నిలవాలనేది ఆయన ఫిలాసఫీ. ఇది ఆయనే తన బయో వీడియోలో చెప్పుకున్నారు. అలాగే పరిచయాలు పెరగడంతో తన వ్యాపారాలను కూడా విస్తరించారు. 4. ఆయన రియల్ ఎస్టేట్, ఫుడ్ అండ్ బేవరేజ్, ఐటీ, పవర్ అండ్ ఎనర్జీ, సీ పోర్టు రంగాల్లోని అనేక కంపెనీల్లో భాగస్వామిగా చేరాడు. మెడాలన్, వాన్‌పిక్ సీపోర్టు, మహాకల్ప ఇన్‌ఫ్రా, మాట్రిక్స్ నేచురల్ రిసోర్స్ వంటి దాదాపు 14 కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నారు. 5. లంచం, మనీ లాండరింగ్ హవాలా కేసులను ఎదుర్కొంటున్నారు. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న మీట్ వ్యాపారి మొయిన్ ఖురేషితో మనీలాండరింగ్ కేసులో సతీష్ సహా నిందితుడిగా ఉన్నారు. ఖురేషితో కలిసి అక్రమ వ్యాపారాలు కూడా చేసినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే తనపై ఉన్న మనీ లాండరింగ్ కేసుల నుంచి తప్పించుకునేందుకు ఖురేషి ద్వారా సీబీఐ అధికారులకు సతీష్ లంచం ఇచ్చినట్లు స్పష్టమైంది. 6. తనను కేసు నుంచి తప్పించేందుకు సీబీఐ అత్యున్నత అధికారిగా ఉన్న రాకేష్ అస్తానా.. మధ్యవర్తి ద్వారా రూ.5 కోట్లు లంచం అడిగారంటూ చేసిన ఆరోపణ సీబీఐని ఓ కుదుపు కుదిపేసింది. ఆ సమయంలో సీబీఐ డైరెక్టర్‌గా పని చేసిన రాకేష్ ఆస్థానా, మరో సీబీఐ అధికారి అలోక్ వర్మ మధ్య చిచ్చుపెట్టింది. ఈ వ్యవహారంలో సీబీఐ డీఎస్పీ అరెస్టు కూడా అయ్యారు. రాకేష్ ఆస్థానాకు రూ.3 కోట్లు లంచం ఇచ్చినట్లు స్పష్టం అవ్వడంతో చేసింది. ఈడి కస్టడిలో 2019 ఆగస్టు 2న సానా సతీష్ కిలక విషయాలు వెల్లడించారు. దీంతో ఆయకు ఉన్న లింకులపై రాజకీయ నేత షబ్బీర్ అలీ, నగల వ్యాపారి సుఖేష్ గుప్తా, ప్రముఖ స్కూల్ డైరెక్టర్ రమేష్, వ్యాపారవేత్త చాముండీలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. 8. సానా సతీష్ మంత్రి నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడుగా ఉన్నాడు. లోకేష్ యువగళం పాదయాత్ర ఖర్చును చాలా వరకు సానా సతీష్ చూసుకున్నారు. ఆయన ప్రస్తుతం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పదవిలో ఉన్నారు. అయితే 2024 ఎన్నికల్లో కాకినాడ ఎంపీ టిక్కెట్టు ఆశించారు. అందుకనుగుణంగానే కాకినాడ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ ఫ్లెక్సీలు, పోస్టర్లు అతికించారు. కానీ ఆ సీటు జనసేనకు కేటాయించడంతో ఆయన పోటీ చేయలేకపోయారు. ఆ ఎన్నికల ముందే తొలిసారి ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనేమీ టీడీపీలో సీనియర్ నేతఏమీ కాదు. 9. సానా సతీష్‌కు సామాజిక అంశం కలిసొచ్చింది. సానా సతీష్ కాపు సామాజిక వర్గం కాగా, ఆయన భార్య కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు. దీంతో ఆయనకు సామాజిక అంశం కూడా కలిసి రావడంతో రాజ్యసభ దక్కింది. 10. సానా సతీష్‌ను రాజ్యసభకు ఎంపిక చేయడంపై టీడీపీలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. నేతలెవ్వరూ బహిరంగంగా మాట్లాడకపోయినా.. లోలోపల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ క్యాడర్ బహిరంగంగానే వ్యతిరేకిస్తోంది. వైసీపీని ఎప్పుడూ ఈడీ, సీబీఐ కేసులంటూ వ్యతిరేకించిన, టీడీపీ ఇప్పుడు ఈడీ, సీబీఐ కేసుల్లో ఉన్న సానా సతీష్‌ను రాజ్యసభకు పంపించేంత ప్రాధాన్యత ఇవ్వడంపై టీడీపీలోనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ఖర్చు భరించాడని, అదే ఆయనను రాజ్యసభకు పంపడానికి కారణమని అంటున్నారు.

రాజ్యాంగ సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులను ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. అంటే జమిలి ఎన్నికలు ఖాయం అనుకోవచ్చు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో వైసీపీ 11 సీట్లకే పరిమితమై ప్రతిపక్షహోదా కూడా దక్కించుకోలేదు. కానీ ఇప్పుడు వైసీపీకి జమిలి రూపంలో ఆశలు మొగ్గలుతొడుగుతున్నాయి. జమిలి ఎన్నికలు వస్తే సత్తా చాటాలని వైసీపీ అప్పుడే కసరత్తులు మొదలుపెట్టిందట. జమిలి ఎన్నికలు 2027లో వస్తాయనే నమ్మకంతో రాజకీయ కార్యకలాపాలను మరింత స్పీడుగా నిర్వహించాలని వైసీపీ భావిస్తోంది. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో కూడా జగన్ జమిలి ఎన్నికల ప్రస్తావన తెచ్చారు. అది మన చేతుల్లో లేదు కానీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రెడీ కావాలని పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. అంటే జమిలీ ఎన్నికలపై వైసీపీ మంచి ఆశలు పెట్టుకుంటోందని జోరుగా ప్రచారం జరుగుతోంది. కానీ ముందే జమిలీ ఎన్నికలు వస్తాయన్నదానిపై ఎలాంటి క్లారిటీ లేదు. ఎందుకంటే కేంద్రం తమ పదవీ కాలాన్ని తగ్గించుకుని ఎన్నికలకు వెళ్లే సాహసం చేస్తుందని ఎవరూ అనుకోవడం లేదు. ఒకే సారి జమిలీ ఎన్నికలు పెట్టడం కష్టం అయితే.. వచ్చే సారి పాక్షిక జమిలీ.. ఆ తర్వాత పూర్తి స్థాయి జమిలి పెడతారు ఎలా చూసినా.. కేంద్రం తన పదవి కాలాన్ని మాత్రం తగ్గించుకుంటుందని ఎవరూ అనుకోవడం లేదు. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ఓ తేదీ అనుకుని ఆ తేదీ కన్నా ముందు పదవీ కాలం ముగిసిపోయే రాష్ట్రాల పదవీ కాలం పెంచాలి. లేదంటే రాష్ట్రపతి పాలన విధించాలి. మరోవైపు పదవీ కాలం అయిపోయే వారి పదవీ కాలం తగ్గించాలి. ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఏ తేదీ అనుకుంటారంటే.. సహజంగా.. పార్లమెంట్ ఎన్నికలు జరిగే తేదీనే అనుకుంటారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతాయి. కాస్త ముందుగా ఐదు రాష్ట్రాలు. ఆ తర్వాత మరో ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతాయి. అలా అన్నింటినీ కలిపితే సగం కంటే ఎక్కువ రాష్ట్రాలు కలసి వస్తాయి. అంటే.. కేంద్రం పదవీ కాలం తగ్గించకోవాల్సిన అవసరం ఉండదు. జమిలీ ఎన్నికలు ఖాయమే అయినా ముందస్తుగా వస్తాయన్నది మాత్రం వైసీపీ ఊహేనని ఏపీ కూటమి అంటోంది. పార్టీ క్యాడర్ ఇనాక్టివ్ కాకుండా ఉండేందుకు జగన్ తో పాటు వైసీపీ నేతలు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని అంటున్నారు. పార్టీని కాపాడుకునేందుకు నేతల్లో జమిలి ఆశలను పెంచుతుందని కొట్టిపారిస్తున్నారు. ఇదిలా ఉండగా జమిలీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. జమిలి ఎన్నికలు అమల్లోకి వచ్చినా.. అమలు జరిగేది 2029 సంవత్సరంలోనే అన్నారు. జమిలిపై అవగాహన లేని వైసీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని విమర్శించారు. నిజానికి ఏపీ ప్రజలు మొన్ననే తీర్పు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలే అయ్యింది. ఇంతలోనే ఎన్నికలు వచ్చేయాలని వైసీపీకి ఇంత ఉబలాటమెందుకనే వాదన రాజకీయ వర్గాల్లో పడుతుండటం సరైన అభిప్రాయమేనా అని ప్రశ్నిస్తున్నారు విశ్లేషకులు.

# సభ్యత్వంలో టీడీపీ రికార్డ్...





**విజయవాడ, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 21:** సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది. తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డు సృష్టించింది. 73 లక్షలకు పైగా సభ్యత్వ నమోదు జరిగింది. ఒక ప్రాంతీయ పార్టీ ఈ స్థాయిలో సభ్యత్వ నమోదు పూర్తి చేయడం రికార్డు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారాధ్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా జట్టు స్పీడ్ తో ముందుకు సాగింది. పార్టీ స్థాపించిన 43 ఏళ్లలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ సమయంలోనే సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో జరగడం విశేషం. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు ప్రారంభం అయింది. ఈ స్వల్ప వ్యవధిలోనే 73 లక్షల సభ్యత్వ నమోదు జరగడం నిజంగా రికార్డ్ బ్రేక్. అధికారంతో సంబంధం లేకుండా తెలుగుజాతి ప్రయోజనాల కోసం 43 ఏళ్లుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్న పార్టీ తెలుగుదేశం. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించి జాతీయస్థాయిలో తమ ఉనికి చాటుకుంటుంది. అధునాతన విధానాలతో దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోంది. టాప్ 5లో రాజంపేట, నెల్లూరు సిటీ, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయి. సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది. సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా.. నేటికి 73 లక్షలకు చేరింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది. సభ్యత్వ నమోదు అంశాలను ఆ విభాగ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. నేటికి దాదాపు 73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా..ఇందులో 85 వేల మంది తెలంగాణ రాష్ట్రం నుంచి పొందారు. ఇప్పటి వరకు జరిగిన నమోదులో 54 శాతం మంది కొత్త వారు సభ్యత్వం తీసుకున్నారుసభ్యత్వ నమోదులో 1.18 లక్షలతో రాజంపేట మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు సిటీలో 1.06 లక్షలు, కుప్పంలో 1.04 లక్షలు, పాలకొల్లులో 1.02 లక్షలు, మంగళగిరిలో 90 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ కార్యక్రమంపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ కార్యక్రమంతో పార్టీ బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని చంద్రబాబు అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలన్నారు. సభ్యత్వ నమోదుపై ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు సమీక్షించారు. సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి పని చేసిన నేతలను అభినందించారు. కేడర్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు తో బలమైన టిడిపి ఆర్మీ ని తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా చేయూతనందిస్తామని చెప్పుకొచ్చారు. మొత్తానికి అయితే ఇండియన్ పొలిటికల్ హిస్టరీలో సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీది ప్రత్యేక స్థానం. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారుకష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్ధతిలో పదవులు ఇవ్వడంతో పాటు.. ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# విద్యా, వైద్యరంగాలపై నిర్లక్ష్యం తగదు !

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్యరంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టి పోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరీకి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు. పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో వంచన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యారంగం మరీ కుదేలవడం ఖాయం. పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూతపడడానికి ఇవి తోడ్పడతాయి. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటి కసరత్తులు అన్నీ చేస్తున్నాయన్న భావన కలుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే జరుగుతుంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్న ప్రయత్నాలు మాత్రం జరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగుతుందన్నది చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్దితో నడవడం మాని, ప్రజలకు అవసరపడే, అందుబాటులో ఉండే స్కూళ్లను బలోపేతం చేయాలి. అలాగే ఆరోగ్యశ్రీతో పనిలేకుండా వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడే సంకల్పం నెరవేరుతుంది.

# దక్షిణ మహాసముద్రంలోకి భారీ హిమఖండం

### గ్రేటర్ లండన్‌కు రెండు రెట్లు పెద్దది



**లండన్ :** ప్రపంచంలోని అతి పెద్ద హిమఖండం ఏ23ఏ నెమ్మదిగా కదలడం ప్రారంభమైంది. 30 ఏళ్లకుపైబడి ఉన్న ఈ మంచుకొండ క్రమంగా దక్షిణ మహాసముద్రంలోకి జారుతున్నది. ఇది గ్రేటర్ లండన్‌కు రెండింతలు పెద్దది. దీని బరువు సుమారు లక్ష టన్నులు ఉంటుంది. ఇది అంటార్కిటికాలోని ఫిల్చనర్ ఐస్ షెల్ఫ్ నుంచి 1986లో విడిపోయింది. వెడ్డెల్ సముద్రంలోని దక్షిణ ఓర్క్‌నీ ద్వీపాల వద్ద చిక్కుకుంది. 2020లో ఉత్తర దిశగా నెమ్మదిగా కదలడం మొదలైంది. బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వేకు చెందిన ఓషనోగ్రాఫర్ డాక్టర్ ఆండ్రూ మెయిజెర్స్ మాట్లాడుతూ, కొంత కాలం నిశ్చలంగా ఉన్న తర్వాత మళ్లీ ఈ హిమఖండం కదులుతుండటం ఉత్తేజితంగా ఉందన్నారు. గతంలో పెద్ద హిమఖండాలు వెళ్లిన దారిలోనే ఇది కూడా వెళ్తుందా? అని ఆసక్తిగా చూస్తున్నామని చెప్పారు. స్థానిక పర్యావరణ వ్యవస్థపై దీని ప్రభావం గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు.

**హైదరాబాద్, :** మెడికల్ విద్యార్థులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కొనసాగుతున్నది. స్థానికతను నిర్ధారించడంలో విఫలమైన వైద్యారోగ్య శాఖ.. ఇప్పటికే యూజీ విద్యార్థుల కౌన్సెలింగ్‌ను ఆలస్యం చేసి వేలాది మంది విద్యార్థులను ముప్పుతిప్పలు పెట్టింది. తాజాగా పీజీ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నది. ఓవైపు ఆలిండియా కోటా కౌన్సెలింగ్ రెండో దశ పూర్తయింది. మరోవైపు శుక్రవారం నుంచి పీజీ తరగతులు మొదలయ్యాయి. కానీ, తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు స్థానిక కోటా కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల కాలేదు. ఎప్పుడు విడుదల చేస్తారో తెలియని పరిస్థితి. పీజీ అడ్మిషన్లలో 'స్థానికత'పై ప్రభు త్వం విడుదల మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఆలిండియా కోటా కింద అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. ఇప్పటికే రెండు రౌండ్ల కౌన్సెలింగ్ పూర్తయింది. ఇలాగే ఆలస్యం చేస్తే ఆలిండియా కోటా అడ్మిషన్లు పూర్తవుతాయని, తాము రెంటి కి చెడ్డ రేవడిలా మిగిలిపోతామని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొందరు ఆలిండియా కోటా అడ్మిషన్ల కోసం రూ.25 వేల ఫీజు చెల్లించారని, అది కూడా నష్టపోయే అవకాశం ఉన్నదని వాపోతున్నారు. ఇప్పటికైనా వైద్యారోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ ఈ అంశంపై దృష్టిసారించాలని విద్యార్థులు కోరుతున్నారు.

# మాకో ఇల్లు కావాలి

## పొలిటికల్ సినిమా స్టార్ట్..

**హైదరాబాద్, డిసెంబర్ 21 :** ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ.. తమవారి కోసం పైరవీలు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కమిటీల ఏర్పాటు పూర్తయ్యింది. కానీ.. అసలు సమస్య ఇక్కడే వచ్చింది. గ్రామాల విషయం పక్కనబెడితే.. పట్టణాల్లో ఈ కమిటీలో కౌన్సిలర్లు, కార్పోరేటర్లు కీలకంగా మారారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే చాలామంది కౌన్సిలర్లుగా ఉన్నారు. కొన్నిచోట్ల బీజేపీ వారు ఉన్నారు. కమిటీల్లో వారు ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారిపై పైచేయి సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.కొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. అలాంటి చోట కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు కాంప్రమైజ్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. తాను కౌన్సిలర్ కాబట్టి.. తమ అనుచరులకు కొన్ని, అధికారం మీది కాబట్టి మీకు కొన్ని అని ఇండ్లను పంచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. తొలి దశలో తక్కువ ఇండ్లు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఇండ్ల కోసం నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.చాలాచోట్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సమస్యగా మారబోతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కమిటీల ఏర్పాటు విషయంలోనే గొడవలు అయ్యాయి. కాంగ్రెస్ కాకుండా వేరే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు కమిటీల్లో చోటు ఇవ్వడంపై ఘర్షణలు జరిగాయి. అలాంటి పంచాయితీలు కలెక్టర్ల దగ్గరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కమిటీలు ఏర్పాటు చేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.ఇప్పటికే అన్ని జిల్లాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. 30 - 35 ప్రశ్నల ఆధారంగా వివరాలను సేకరించి.. ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తున్నారు. అన్ని కోణాల్లో వివరాలను క్రోడీకరించి అసలైన అర్హులకే స్కీమ్ ను వర్తింపజేయనున్నారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. గ్యారెంటీ పథకాల కోసం మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 82,82,332 అప్లికేషన్లు అందాయి. భారీ సంఖ్యలో దరఖాస్తులు రావటంతో వీటి వడపోత ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్ గా మారింది.

మహాగణిత శాస్త్రవేత్త మన శ్రీనివాస రామానుజన్. 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఆయన తలిదండ్రులు కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్. పన్నెండేళ్ల వయసులోనే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ 'ఆయిలర్' సూత్రాలు, త్రికోణమితికి చెందిన అనేక సమస్యలను స్వయంగా సాధించాడు. రామానుజన్‌లోని తెలివితేటలను బయటకు తీసుకువచ్చిన గ్రంథం కార్ రాసిన 'సినాప్సిస్', అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం ఎన్నో పుస్తకాలు రిఫర్ చేసినా అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. అప్పటికే అందులో చాలా సమస్యలు నిరూపించబడ్డాయన్న విషయం తెలియకపోవడంతో వాటిని తన పద్ధతితో సాధించాడు.కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ ఎఫ్.ఎ. పరీక్ష తప్పాడు. తర్వాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చదువుకు చేరాడు. అక్కడ గణితోపాధ్యాయునిగా ఉన్న ఎన్.రామానుజాచారి సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని తనదైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించే వాడు. రామానుజన్ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. తర్వాత రామానుజం 1909లో జానకి అమ్మాళ్‌ను పెళ్లి చేసుకున్నాడు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించేవాడు. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా?వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపాడు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. అక్కడ రాత్రనకా, పగలనకా గణితం పైనే ఏకాగ్రత పెట్టి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టాడు రామానుజన్. ఫిబ్రవరి 28, 1918లో 'ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ' గౌరవం పొందిన రెండవ భారతీయుడిగా, 1918 అక్టోబర్‌లో 'ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి' గౌరవం పొందిన మొదటి భారతీయుడిగా చరిత్రకెక్కాడు. 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు. మనదేశ ఔన్నత్యాన్ని జగతికి చాటిన రామానుజన్, అనారోగ్య కారణంగా చివరకు ఏప్రిల్ 26, 1920న అస్తమించాడు. అప్పటికి ఆయన వయసు 33. చివరిదశలో 'మ్యాజిక్ స్క్వేర్', 'ప్యూర్ మాథ్స్‌కు చెందిన నంబర్ థియరీ', 'మాక్ తీటా ఫంక్షన్స్' చాలా ప్రసిద్ధి పొందాయి. వీటి ఆధారంగా ఆధునికంగా కనుగొన్న స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని 1986-87 రామానుజన్ శతజయంతి ఉత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. రామానుజన్ నోటు పుస్తకాలపై, గణిత సిద్ధాంతాలపై రామానుజన్ ఇనిస్టిట్యూట్‌లో, అమెరికాలోని 'ఇలినాయిస్' యూనివర్సిటీలో నేటికీ రీసెర్చ్ జరుగుతోంది. గణితశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును 'జాతీయ గణితదినోత్సవం'గా ప్రకటించింది.

# రూపాయి మహా పతనం



అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమౌతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఒక శాతం క్షీణించింది. ఇదే ఒక రికార్డు కాగా, గురువారం ఈ పతనం మరింత దిగ్భ్రాంతికర స్థాయికి చేరింది. రూపాయి విలువ 85.08కి పడిపోయింది. ఇది ఆ ముందు రోజుతో పోలిస్తే 14 పైసల తగ్గుదల. అంటే ఒక్క డాలర్‌కు బదులుగా 85 రూపాయల ఎనిమిది పైసలు చెల్లించాల్సి వస్తుందన్నమాట! రూపాయి విలువ ఈ స్థాయిలో పతనం కావడం గతంలో ఎన్నడూ లేదు. అందుకే ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కలకలం రేపింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా హడావిడిగా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంలో ఈ చర్యలు ఏమాత్రం సుస్థిర ఫలితాలను సాధిస్తాయో వేచి చూడాల్సిందే! రూపాయి పతనం కొంత కాలంగా కొనసాగుతూనే ఉండటమే ఈ సందేహాలకు కారణం. సెప్టెంబర్ నెల నుండి ఈ పతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడిపోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక నిపుణులు రకరకాల విశ్లేషణలు చేశారు. అయితే, ప్రజలను చీల్చి ఎన్నికల పబ్బాలను గడుపుకునే పనిలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అప్పట్లో ఈ విషయమే పట్టలేదు. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. నిజానికి ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ దిశలో సంకేతాలు కనిపించాయి. 'నిశితంగా గమనిస్తున్నాం. 2025 సంవత్సరం వరకు పతనం 84 రూపాయల మార్కుకు చేరకుండా చూస్తాం.' అని ఆర్‌బిఐ వర్గాలు అప్పట్లో మీడియా ప్రతినిధులకు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. కాని జరిగింది వేరు. చూస్తుండగానే అక్టోబర్‌లో 84 రూపాయలకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రెండవ సారి ఎన్నికైనప్పటి నుండి రూపాయి పతనం మరింత వేగంగా కొనసాగింది. అమెరికా అధ్యక్ష ఫలితాలు వెలువడిన నవంబర్ ఆరున డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 84.23గా ఉంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న వివిధ ఇతర పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరుగుతాయన్న అంచనాలు కూడా రూపాయి విలువ పతనానికి కారణాలుగా చెబుతున్నారు. మొత్తం మీద రూపాయి వేగంగా పతనం చెందడంతో ఇప్పుడు ఒక డాలర్ విలువ 85 రూపాయలకు పైగా చేరింది. దీంతో రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న విదేశీ నిల్వలు వేగంగా కరిగిపోవడం ప్రారంభమైంది. స్టాక్ మార్కెట్‌లోని విదేశీ పెట్టుబడులకు రెక్కలు వస్తున్నాయి. తమ పెట్టుబడుల విలువలు తగ్గిపోతుండటంతో విదేశీ మదుపర్లకు భారత మార్కెట్ ఆశాజనకంగా కనిపించడం లేదు. ఒక్క నవంబర్ నెలలోనే 38 బిలియన్ డాలర్లను విదేశీ పోర్టు ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) ఉపసంహరించుకున్నారు. ఈ ఉపసంహరణ కొనసాగుతూనే ఉంది. దేశీయ మార్కెట్‌పైనా ఇది తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. కొంతకాలంగా సెన్సెక్స్ నేల చూపులు చూస్తుండటమే దీనికి నిదర్శనం. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఎన్నిక కావడానికి దోహదం చేసిన అనేక కారణాల్లో రూపాయి పతనం కూడా ఒకటి. 2014వ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 62.33గా ఉండింది. మోడీ అండ్ కో దీనినే దేశ ప్రజల ముందు భూతద్దంలో చూపారు. తాము అధికారంలోకి వస్తే రూపాయిని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బలోపేతం చేస్తామని, రూపాయి కోసం విదేశాలు క్యూలు కట్టే విధంగా చేస్తామని ప్రచారం చేశారు. కానీ, జరిగింది వేరు. దాదాపుగా ప్రతి ఏడాది రూపాయిది పతనోన్ముఖమే! బలహీనమైన రూపాయి కారణంగా దిగుమతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోడీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి. ఈ విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయం వైపు మళ్లడమే అన్ని సమస్యలకు పరిష్కారం.

# పాలమూరు గులాబీలో కుమ్ములాటలు



మహబూబ్ నగర్, డిసెంబర్ 21: మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ పాలిటిక్స్ విచిత్రంగా తయారయ్యాయి. అక్కడ బీఆర్ఎస్ రాజకీయాలు ప్రజలకు కాదు.అసలు పార్టీ శ్రేణులకే అర్థం కావడం లేదంట. ఎన్నికల ముందు పార్టీ కార్యక్రమాలు అంటే ఎంతో హడావిడి ఉండేది. ఇప్పుడు అసలు పార్టీ జిల్లా అధ్యక్షుడితో పాటు, మాజీ ఎమ్మెల్యేలు ఎవరు పెద్దగా ఆక్టివ్‌గా లేరని క్యాడర్ లో చర్చ నడుస్తోంది. ఇక జిల్లా కేంద్రంలో అయితే ఆ పాలిటిక్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తున్నాయి. పార్టీ సొంత నిధులతో నిర్మితమైన జిల్లా కార్యాలయం ఎన్నికల్లో ఓటమి తర్వాత నిరుపయోగంగా మరిందనుకుంటే? కొత్తగా మరో కార్యాలయం తెర మీదకు వచ్చింది.మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యాలయం ఎన్నికల తర్వాత ప్రమోషన్ పొందింది. అందుకేనెమో ఇప్పుడు ఏకంగా జిల్లా పార్టీ కార్యాలయం అని స్టికర్ మార్చేసుకుంది. .. వాస్తవానికి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో జిల్లా పార్టీ కార్యాలయం వద్ద ఒకరో ఇద్దరు కూడా కనిపించేవారు కాదు. అదే టైంలో న్యూ టౌన్ లో ఉన్న నియోజకవర్గ కార్యాలయంలోనే కార్యకర్తలు, నాయకుల సందడి కనిపించేది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ నిత్యం ఇదే కార్యాలయానికి రావడం, కార్యక్రమాలు నిర్వహించి హడావుడి చేశారు?.అనంతరం ఎంపీ ఎన్నికల్లోను అదే తరహా పార్టీ కార్యక్రమాలు నిర్వహించే వారు..అంతవరకు అంతా బాగానే ఉన్నా? అకస్మాత్తుగా నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి జిల్లా పార్టీ కార్యాలయంగా పేరు మార్చడం గులాబీ క్యాడర్ లో చర్చనీయాంశం అయింది. జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున సొంత భవనం నిర్మంపచేసి?. జిల్లా పార్టీ కార్యాలయం అందులో ఏర్పాటు చేసి ఆ భవనాన్ని స్వయంగా కారు పార్టీ అధినేత కేసీఆరే ప్రారంభించారు? అలాంటి జిల్లా కార్యాలయానికి నియోజకవర్గ ఆఫీసు ఇప్పుడు పోటీగా మారింది. ఇదంతా ఎందుకు జరిగిందో ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కావడం లేదు. పార్టీలో ఆధిపత్య పోరులో భాగంగానే ఇది జరిగిందా? అన్న అనుమానాలు కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నాయిజడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన హయాంలో ఇప్పటివరకు ప్రారంభోత్సవం తప్ప జిల్లా పార్టీ కార్యాలయంలో ఒక్క సమావేశం కూడా జరగలేదు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయంలోనూ ఎలాంటి సందడి లేకుండా బోసిపోయింది. జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కేంద్రంగా పార్టీ వ్యవహారాలు కొనసాగాయి. దాంతో జిల్లా పార్టీ ఇన్చార్జ్‌కి పెద్దగా పనుండేది కాదని, పార్టీ కార్యకలాపాలు పర్యవేక్షించాల్సిన అవసరం కూడా రాలేందంటారు. పార్టీకి సంబంధించి ఏ పనులైన నేరుగా అధిష్టానంతో చర్చించుకొని నాటి ఎమ్మెల్యేలే చేయించుకునేవారట. దాంతో అటు జిల్లా అధ్యక్షుడు, ఇటు పార్టీ జిల్లా కార్యాలయాలకు ప్రాధాన్యత లేకుండా పోయిందిఎన్నికల తర్వాత సడన్‌గా మరో జిల్లా కార్యాలయం పుట్టుకు రావడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మొదటి నుంచి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో.. శ్రీనివాసగౌడ్ పర్యవేక్షించే నియోజకవర్గ కార్యాలయంలోనే పార్టీ హడావిడి జరుగుతోంది. లక్ష్మారెడ్డి పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండం వల్లే ఇలాంటి పరిణమాలు చోటు చేసుకుంటున్నాయని కేడర్ భావిస్తుంది. జిల్లా కేంద్రంలో తాను హడావిడి చేస్తే మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో తనకు నేరుగా అభిప్రాయ బేధాలు వస్తాయని, లేనిపోని తలనొప్పి ఎందుకని లక్ష్మా రెడ్డి భావిస్తున్నట్లు చెప్తున్నారు.ఏదేమైనా సడన్‌గా నియోజకవర్గ కార్యాలయం? జిల్లా కార్యాలయంగా మార్పు చెందడంతో క్యాడర్ లో గందరగోళం నెలకొంది. ఇద్దరు మాజీ మంత్రుల మధ్య గ్యాప్ కారణంగానే శ్రీనివాసగౌడ్ నియోజకవర్గం ఆఫీసుకి జిల్లా పార్టీ కార్యాలయం బోర్డు పెట్టించారంటున్నారు. మొత్తానికి ఓటమి తర్వాత కూడా పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతల రాజకీయం ఎవరికీ అంతుపట్టకుండా తయారైంది.




టీమిండియా కెప్టెన్‌గా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రానే సరైన ఆప్షన్ అని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్ అన్నాడు. రోహిత్ శర్మ తర్వాత టీమిండియా సారథ్య బాధ్యతలు అతనికే ఇవ్వాలని సూచించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియాను నడిపించిన విషయం తెలిసిందే.వ్యక్తిగత కారణాలతో ఈ మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరం కాగా.. బుమ్రా తాత్కలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. అసాధారణ కెప్టెన్సీతో పాటు అద్భుత బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌లో భారత్‌కు చారిత్రాత్మక విజయాన్నందించాడు. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌కు రోహిత్ శర్మ అందుబాటులో రావడంతో అతనే జట్టును నడిపించగా.. టీమిండియా 10 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. బ్రిస్బేన్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో భారత్ డ్రాతో గట్టెక్కింది. రోహిత్ శర్మ అటు బ్యాటర్‌గానూ.. ఇటు కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. చివరి రెండు టెస్ట్‌ల్లోనూ రోహిత్ విఫలమైతే.. కెప్టెన్సీకి గుడ్ బై చెబుతాడని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియాకు బుమ్రా అద్భుతమైన కెప్టెన్సీ ఆప్షన్ అవుతాడని అలెన్ బోర్డర్ అభిప్రాయపడ్డాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అద్భుతంగా ఉంది. పెర్త్ టెస్ట్‌లో బుమ్రా అసాధారణ బౌలింగ్‌తో పాటు సూపర్ కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా తనను తాను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. ఫీల్డ్ సెటప్ కూడా అద్భుంగా సెట్ చేశాడు. అతని బౌలింగ్ శైలి ఇతర బౌలర్ల కంటే భిన్నంగా ఉంటుంది.ముఖ్యంగా మణికట్టు, బంతిని వదిలే స్థానం కాస్త ఆలస్యంగా ఉంటుంది. అతని రన్నప్ కూడా భిన్నంగా ఉంటుంది. దాంతో బుమ్రా బౌలింగ్‌లో బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నారు.'అని అలెన్ బోర్డర్ వివరించాడు. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానుంది.




కిస్థాన్ జట్టు ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. రెండో వన్డేలో పాకిస్థాన్ దక్షిణాఫ్రికాను ఓడించి 2-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత, దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ హెన్రిచ్ క్లాసెన్‌కు ఐసిసి కఠినమైన శిక్ష విధించింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హెన్రిచ్ క్లాసెన్ హారీస్ రవూఫ్, రిజ్వాన్, బాబర్ ఆజంలతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. ఆ తర్వాత అతను ఔట్ అయిన తర్వాత స్టంప్‌లను తన్నాడు. అయితే, ఈ చర్యకు ఐసీసీ ఇప్పుడు క్లాసెన్‌కు కఠినమైన శిక్ష విధించింది. వాస్తవానికి తొలుత ఆడుతున్న పాకిస్థాన్‌కు 329 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనిపై స్పందించిన దక్షిణాఫ్రికా జట్టు ఛేజింగ్‌లో ఉంది. ఆ తర్వాత ఇన్నింగ్స్ 44వ ఓవర్లో సెంచరీకి కేవలం మూడు పరుగుల దూరంలో ఉన్న హెన్రిచ్ క్లాసెన్ (97 పరుగులు) అవుటయ్యాడు. దీంతో అతనికి కోపం వచ్చి స్టంప్‌లను తన్నుతూ నడవడం ప్రారంభించాడు. దీంతో ఐసీసీ అతనికి మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా ఇచ్చింది. అతను ఐసీసీ ప్రవర్తనా నియమావళి 2.2ను ఉల్లంఘించినందుకు దోషిగా తేల్చింది. ఈ మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లతో క్లాసెన్ కూడా గొడవపడ్డాడు. ఇన్నింగ్స్ 26వ ఓవర్ చివరి బంతికి హారిస్ రవూఫ్‌తో క్లాసెన్ వాగ్వాదానికి దిగగా, మధ్యలో రిజ్వాన్ కూడా వచ్చాడు. ఆ తర్వాత, బాబర్ ఆజం రక్షించడానికి వచ్చాడు. అంపైర్ల జోక్యంతో విషయం సర్దుమణిగింది. మ్యాచ్ గురించి మాట్లాడితే, కెప్టెన్ రిజ్వాన్ 80 పరుగులు, బాబర్ అజామ్ 73 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్‌కు ముందు పాకిస్థాన్ 49.5 ఓవర్లలో 329 పరుగులు చేసింది. ప్రతిస్పందనగా, హెన్రిచ్ క్లాసెన్ తప్ప, దక్షిణాఫ్రికా తరపున ఎవరూ పాక్ బౌలర్లను ఎదుర్కోలేకపోయారు. క్లాసెన్ 74 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 97 పరుగులు చేశాడు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు కేవలం 248 పరుగులకే ఆలౌటైంది. 81 పరుగుల తేడాతో ఓడిపోయింది. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది నాలుగు వికెట్లు, నసీమ్ షా మూడు వికెట్లు తీశారు.

# మెల్‌బోర్న్ మైదానంలో బలంగా విరాట్ కోహ్లీ రికార్డు



మెల్‌బోర్న్ మైదానంలో విరాట్ కోహ్లీ రికార్డు బలంగా ఉంది. విరాట్‌కు సెంచరీ చేసిన హిస్టరీ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో విరాట్ కోహ్లీ మరో సెంచరీ సాధించగలడనే మాట వినిపిస్తోంది. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ %వీజ+%లో మూడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. మూడింటిలో కోహ్లీ గణాంకాలు అద్భుతమైనవి. విరాట్ ప్రస్తుతం బ్యాడ్ ఫామ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఎంసీజీలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీ 316 పరుగులు చేశాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. ఇక నాలుగో టెస్టులో ఎలా ఆడతాడో చూడాలి. ఎంసీజీలో విరాట్ కోహ్లీ అత్యధిక స్కోరు 169లుగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పెర్త్ టెస్టులో సెంచరీ చేసి మెల్‌బోర్న్ లేదా సిడ్నీలో విరాట్ పరుగులు చేయగలడని అంటున్నారు. ఎంసీజీలో విరాట్ కోహ్లీ స్ట్రైక్ రేట్ 52.57గా ఉంది. అయితే ప్రస్తుతం అతను ఆస్ట్రేలియా బౌలర్లతో పోరాడుతున్నాడు. విరాట్ కోహ్లీ %వీజ+%లో తన టెస్ట్ మ్యాచ్‌లలో రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. ప్రస్తుత సిరీస్‌లో విరాట్‌కు ఒకే ఒక్క సెంచరీ ఉంది. ఎంసీజీ టెస్టులో విరాట్ కోహ్లీ సెంచరీ చేశాడు. ఈ సిరీస్‌లో విరాట్ సెంచరీ చేశాడు. మెల్‌బోర్న్‌లో మరో సెంచరీ సాధిస్తే భారీ రికార్డులు సృష్టించనున్నాడు. బోర్డర్-గవాస్కర్ సిరీస్ విరాట్ కోహ్లీకి చివరిది కావొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లీ ప్రతి సందర్భంలోనూ అద్భుతాలు చేసి నిరూపించుకోవాల్సి ఉంటుంది. స్క్వాడ్‌లు: భారత జట్టు: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్(కీపర్), రోహిత్ శర్మ(కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్. ఆస్ట్రేలియా జట్టు: ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుస్చాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ(కీపర్), పాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, జోష్ హాజిల్‌వుడ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, బ్రెండన్ డాగ్ట్ , సీన్ అబాట్.

# గత రెండు రోజులుగా తనకేం తోచడం లేదు

## అశ్విన్ భార్య ఎమోషనల్ పోస్ట్



టీమిండియా ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ బ్రిస్బేన్ టెస్ట్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా, టెస్టుల్లో అశ్విన్ కీలక బౌలర్‌గా మారిన సంగతి తెలిసిందే. అయితే, అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత అంతా షాక్ అయ్యారు. గబ్బా టెస్టు తర్వాత రోహిత్‌శర్మతో కలిసి అశ్విన్ మీడియాతో మాట్లాడాడు. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నట్లు షాకిచ్చిన సంగతి తెలిసిందే. అయితే, అశ్విన్ ఇలాంటి షాకింగ్ నిర్ణయం ఎందుకు తీసుకున్నాడు? అంటూ చాలామంది సోషల్ మీడియాలో ప్రశ్నలు గుప్పిస్తున్నారు. ఇదే క్రమంలో రవిచంద్రన్ అశ్విన్ భార్య ప్రీతి నారాయణన్ సోషల్ మీడియా వేదికగా ఓ కీలక స్టేట్‌మెంట్‌తో షాక్ ఇచ్చారు. ఇన్ స్టా వేదికగా పోస్ట్ చేసిన ఆమె, 'గత రెండు రోజులుగా నాకేం తోచడం లేదు. ఏం చెప్పాలో అర్థ కావడం లేదు. నా లైఫ్ పార్టనర్ గురించి చెప్పాలా, నాకు ఇష్టమైన క్రికెటర్ గురించి మాట్లాడాలా? అసలు ఏం అర్థం కావడం లేదు" అంటూ చెప్పుకొచ్చారు. కాగా, రిటైర్మెంట్ చేసిన తర్వాత భారత్‌కు తిరిగొచ్చిన అశ్విన్‌కు ఘనంగా స్వాగతం తెలిపింది. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా జట్లు సమంగా నిలిచాయి. తొలి టెస్ట్‌లో భారత్ గెలిస్తే, రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా గెలిచింది. మూడో టెస్ట్ డ్రాగా ముగిసింది. దీంతో డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్ట్ జరగనుంది.

# టీమిండియా మాజీ ఆటగాడిపై అరెస్ట్ వారెంట్..

## ఎఫ్ఐఎఫ్ చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదులు



టీమిండియా మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్పపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఉద్యోగులను, ప్రభుత్వాన్ని మోసం చేసిన కేసులో అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. రాబిన్ ఉతప్ప సెంచరీస్ లైఫ్ స్టైల్ బ్రాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీని నడుపుతున్నాడు. ఈ కంపెనీలో పనిచేస్తున్న చాలా మందికి ఎఫ్ఐఎఫ్ చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. రాబిన్ ఉతప్పకు చెందిన కంపెనీ జీతంలో పీఎఫ్ సొమ్మును కట్ చేసినా.. ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాల్సిన రూ. 23 లక్షలు జమ చేయలేదంట. దీంతో రాబిన్ ఉతప్ప కంపెనీ మోసం చేసిందంటూ ఆరోపించారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పీఎఫ్‌వో ప్రాంతీయ కమిషనర్ షడక్షిరి గోపాల రెడ్డి రాబిన్ ఉతప్పను అరెస్ట్ చేయాలంటూ పులకేశి నగర్ పోలీసులకు ఈ నెల నాలుగో తేదీన లేఖ రాశారు. ఈ నేపథ్యంలో నోటీసు జారీ చేసేందుకు పోలీసులు రాబిన్ ఉతప్ప ఇంటికి వెళ్లారు. కానీ, ప్రస్తుతం అతను ఆ చిరునామాలో నివాసం ఉండడంలేదు. దీంతో ఇప్పుడు రాబిన్ ఉతప్పపై అరెస్ట్ వారెంట్ అమలులోకి వచ్చింది. ప్రస్తుతం రాబిన్ ఉతప్ప ఇండియాను వదిలి దుబాయ్‌లో స్థిరపడ్డాడు. ప్రస్తుతం అతడిపై కేసు నమోదు కావడంతో బెంగళూరు వచ్చే అవకాశం ఉంది. టీమిండియా తరపున 46 వన్డేల్లో 42 ఇన్నింగ్స్‌లు ఆడిన రాబిన్ ఉతప్ప 6 అర్ధసెంచరీలతో మొత్తం 934 పరుగులు చేశాడు. అలాగే, అతను 13 %ట%20 మ్యాచ్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు మరియు 12 ఇన్నింగ్స్‌లలో 249 పరుగులు చేశాడు. 2022లో అన్ని రకాల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఉతప్ప ఇప్పుడు తన కుటుంబంతో కలిసి దుబాయ్‌లో స్థిరపడ్డాడు.

# ఇద్దరు వైస్ కెప్టెన్లను నియమించిన ఆస్ట్రేలియా..



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడు మ్యాచ్‌లు ముగిసినా ఇంకా టైగానే ఉంది. తొలి టెస్టులో భారత్ విజయం సాధించగా, రెండో టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించింది. కాగా, బ్రిస్బేన్‌లో జరిగిన మూడో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో జరగనున్న నాలుగో టెస్టుకు ఇరు జట్లు సన్నాహాలు ప్రారంభించాయి. ఇంతకు ముందు ఆస్ట్రేలియా జట్టులో ఇద్దరు ఆటగాళ్లకు చోటు కల్పించింది. ట్రావిస్ హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్ కూడా వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. అయితే, ఆస్ట్రేలియా చేసిన ఈ చర్య తర్వాత, నాల్గవ టెస్టులో హెడ్ ఆడటంపై మరోసారి ఉత్కంఠ నెలకొంది. గబ్బాలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ట్రావిస్ హెడ్ గాయపడిన సంగతి తెలిసిందే. ట్రావిస్ హెడ్‌కు గజ్జల్లో గాయమైంది. అయితే, హెడ్ తర్వాత అతని గాయం గురించి చెప్పిన విషయం తెలిసిందే. అతనికి కొంచెం వాపు కలిగి ఉంది. అయితే, అతను మెల్‌బోర్న్ టెస్టు ఆడటంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఇదిలా ఉంటే, గత రెండు టెస్టులకు ఆస్ట్రేలియా జట్టులో మార్పులు చేసి, హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్‌ను వైస్ కెప్టెన్‌గా చేయడంతో, ఈ విషయంపై ఉత్కంఠ మరింత పెరిగింది. ఒకవేళ హెడ్ ఫిట్‌గా ఉండి తదుపరి టెస్టు ఆడితే స్మిత్‌తో పాటు వైస్ కెప్టెన్‌గా ఉండరాదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, స్మిత్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. కాబట్టి, హెడ్ తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉండడు. అయితే, దీనికి సంబంధించి ఆస్ట్రేలియా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే, ఇదే జరిగితే టీమిండియా ఊపిరి పీల్చుకోవడం ఖాయం. ఈ సిరీస్‌లో టీమిండియాకు హెడ్ పెను ప్రమాదంగా మారింది. అతని వికెట్ తీయడం భారత బౌలర్లకు కష్టంగా మారింది. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు ట్రావిస్ హెడ్. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో అతని బ్యాట్ నుంచి పరుగులు వర్షం కురుస్తోంది. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఫ్లాప్ అయిన అతను రెండో ఇన్నింగ్స్‌లో 89 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో హెడ్ 141 బంతుల్లో 140 పరుగులు చేశాడు. గబ్బా టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో అతని బ్యాటింగ్‌లో 152 పరుగులు వచ్చాయి.

యదార్థవాది తెలుగు దినపత్రిక


# పెద్ద సినిమాకు పైరసీ కష్టాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1500 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఈ క్రమంలోనే చిత్రయూనిట్‌కి భారీ షాక్ తగిలింది. ఈ సినిమా ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. సైబర్ నేరగాళ్లు పుష్ప 2 ది రూల్ మొత్తం సినిమా ప్రింట్ రూపంలో ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. దీంతో మూవీ ఈ విధంగా లీక్ కావడం వల్ల కలెక్షన్లపై దారుణంగా దెబ్బ పడే ఛాన్స్ ఉంది. మరోవైపు చిత్రయూనిట్ కూడా ఈ విషయంను సీరియస్‌గా తీసుకోవడమే కాకుండా.. సైబర్ వింగ్‌ను కలిసినట్లు తెలుస్తుంది. దీనిపై కంప్లయింట్ ఇవ్వడంతో పాటు సినిమాను ఆన్‌లైన్ నుంచి తొలగించేందుకు చర్యలు చేపడుతుంది.







## ఒబామాకు నచ్చిన భారతీయ సినిమా అదే..?



అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అనంతరం ప్రజలతో మమేకం అవ్వడానికి సోషల్ మీడియాలో గడుపుతుంటాడు. అయితే ఒబామా అప్పుడప్పుడు తన ఇష్టాలను నెటిజన్లతో పంచుకుంటాడు. ఈ క్రమంలోనే 2024 ఇయర్ ముగుస్తున్న నేపథ్యంలో తనకి ఈ ఏడాది నచ్చిన కొన్ని సినిమాలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. ఇందులో ఒక భారతీయ చిత్రం ఉండడం కూడా విశేషం. ఇంతకీ ఆ సినిమా పేరు. ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్. భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన ఈ చిత్రం రీసెంట్‌గా 82వ గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సినిమాపై ప్రశంసలు కురిపించాడు. అంతేగాకుండా.. తనకు 2024లో నచ్చిన సినిమాలలో 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం మొదటి స్థానంలో ఉంటుందని తెలిపాడు.

## న్యాయ పోరాటంలో అనుమప పరమేశ్వర్



మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్ధ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టైన్మెంట్స్.

## నేను చాలా రఫ్ : ఐశ్వర్యశర్మ

'మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనేం పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా 'డ్రింకర్ సాయి' నా తొలి సినిమా' అని తెలిపింది ఐశ్వర్యశర్మ. 'డ్రింకర్ సాయి' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ . 'ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.' అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.



## చివరకు మిగిలేది అదే : అనన్యపాండే



'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే.. కొత్త సంవత్సరానికి బాధ్యతగా స్వాగతం పలుకుతూ తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'ఈ ఏడాది చాలా ప్రేమను పొందాను. తనను ప్రేమించే చాలామంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. రాబోవు ఏడాది ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలి. ముఖ్యంగా నాతోపాటు అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలి. ఎందుకంటే చివరకు మిగిలేది అదే..' అంటూ కాస్తంత నిర్వేదం, ఇంకాస్త వైరాగ్యాన్ని తన పోస్ట్‌లో పొందుపరచింది అనన్య పాండే. ఇదిలావుంటే.. ఆదిత్యరాయ్ కపూర్‌తో విడిపోయిన ఈ అందాలభామ ప్రస్తుతం వాకర్ బ్లాంకో అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అనంత్ అంబానీ జంతు సంరక్షణ కేంద్రమైన 'వంతారా'లో వాకర్ బ్లాంకో కీలకమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. వారిద్దరి ఇన్‌స్టా పోస్టులు కూ డా ఈ పుకార్లకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.